ఊరంతా ఆ కుఱ్ఱవాని చేష్టచూచి "పనసయ్యగారూ! మీరు జప్తుచేయిస్తే మీ అబ్బాయిగారు జప్తు విడుదల చేయించే రండో!" అని కేకేశారు.

"మరి సాల్లో గానుగెవరు తిప్పుతున్నారు?" అని అడిగేరు పనసయ్యగారు.

"వాళ్ళే కాటోలు మగడు పెళ్ళాలిద్దరూ కామోసు" అన్నారు అంతా.

పనసయ్యగారి కొడుకుమాత్రం కొంచెం తొంగిచూచి "లేదు! సత్తెయ్యవొక్కడే గానుగు లాగుతున్నాడు! పాపం గానుగు లాగుతున్నాడు!" అన్నాడు. ఆ మాటతో లోకానికి కాయకష్టదేవత ప్రత్యక్షమైంది.

## ' లి ' గా డు

సర్వ సామాన్యంగా తెనుగువారిచే నుపయోగింప బడుతూన్న "లిగాడు" శబ్దాన్నే విరిచి "లి" గాడుగా మార్చి దానిని సార్ధకం గావించే విధంగా ఈ కథలో వాడుతూ వున్నాను. పాఠకులు పరామర్శింౘుతుగాక! లేరు మరీ "వన్నెకాడు" "అందగాడు" "ఆటకాడు" "పాటగాడు" అని. అట్టివాడే "లి" గాడున్నూ.

"లి"గాడు అనగా—కొడవలి, గొడ్డలి, గుద్దలి, రోకలి, నాగలి, వీనివి పనిముట్లుగా గైకొని శ్రమపడే మగవ్యక్తి. ఎంత శ్రమపడ్డా వాడు సంపాదించే సంపాదన, కలి, అంబలి, ఈ రెండింటినీ మించిన ఆహారాన్ని సంబాళించుకోవడానికి చాలదు. వాడనేమాటల్లో "దాపలి" "వెలపలి" అని వినబడేవి

గావి ఆ పదాలు "గిలక" పరంగా కాకుండా "గి_త్త" పరంగా వాడేవి అని తెలుసుకోండి. అంతకంటె ఎక్కుడువిద్య వానికడ ఉండదావి కవకాశమేలేదు. వానికున్న కష్టాలన్నీ విభజిస్తే రెండింటికిందకు వస్తాయి. ఒకటి ఆకలి. రెండోది చలి. సంఘంలో వాని అవధి ఎల్లాగు వుంటుందంటే సంపెటపెట్టు తినే దాంగలి యొక్క అవధిలాగుంటుంది. విన్నారా?

ఇటువంటి "లి"గాండ్రు వాళ్ళ భార్యలు "లి" కత్తెలు ఒక కొందరు కలిసి వున్నట్టాయినా వాళ్ళందరినీ మూకుమ్మడిగా మనం "లిగాడు ప్రజ" అని అనవచ్చును.

అనవచ్చును ఏమిటి? వాళ్ళ మొహాల్లోని దిగాలే చెబుతుంది చూడ్డంతోనే "వీళ్ళు 'లిగాడుప్రజ' అని. ఆనందం అనేది వాళ్ళ కళ్ళల్లో మృగ్యం. ఎలా వుంటుంది? వాళ్ళ బ్రతుకూ, పట్నవాసపు రోడ్డుపక్కను నాటబడ్డ చెట్టుయొక్క బతుకూ వొక్కటాకీగా ఉన్నప్పుడు? ఆ చెట్టుకిందే వాళ్ళ విడిది అయినప్పుడు? ఆ చెట్టు తప్పితే మరి ఆస్కారం ప్రపంచంలో— ఈ ప్రపంచంలో ఎక్కడా వాళ్ళకు కానరానప్పుడు?

ఓ సాయంత్రం అటువంటి జనసమూహం తాలూకు ఓ కుటుంబాన్ని చూచి వితర్కించడం నాలో జరిగింది కాబట్టే ఇంత బలవత్తర సాక్షిగా వాళ్లను గురించి నొక్కి వక్కాణింపగల్గుతున్నాను. నమ్మండి నామాట పాఠకులు!

ఆ కుటుంబానిది సంసారమన్నా వొక్కటే సన్యాసంఅన్నా వొక్కటే. ఆ స్త్రినిగురించి జాబితా వ్రాయడం అంటూ వస్తే— తవ్వేమట్టి నెత్తికెత్తుకునే రెండుతట్టలు, వట్టివి కావట్లో ఇబూఆటూ పన్నుకుని. ఆ తట్టల్లో పెద్దకుండలు రెండూ, కూంత కూంత

గంజి వర్ర వున్న ముంతలు రెండూ. వుంచుకుని, భుజాన్ని గునపం గునపానికి పార తగుల్చుకొని మొగాడు ముందు వస్తూ వుంటే, ఆ వెనకనే ఆడది వో చంకను కుర్రాన్ని సముదాయించు కుంటూ, రెండోచేత మారువాల్లే తొళ్లికా, పుచ్చుకు మగాన్ని అనుగమిస్తూ " ఈ చెట్టుకింద దిగుదాంరా ! " అని పట్నంలో గోదావరి గట్టు ప్రక్కను వో చెట్టు మొదట దిగారు. నడచి నడచి ఎక్కన్నుంచో వచ్చినట్టు కనబడే దుమ్ముకాళ్ళతో చెమ్మట తలకట్లతో—

సన్యాసి వస్తే ఎదురువెళ్ళి పట్నంలోని గృహస్థులు అనేకమంది తమయిళ్ళకూ తమయిళ్ళకూ పిల్చి భిక్షలు పెడతారే గాని యిలాంటివాళ్ళను ఎవరున్నూ ఆహ్వానించరు. వారి కెవ దున్నూ ఆతిథ్యమివ్వరు. ఉత్తకొచిరతాలేని ఊరచెట్లు కాబట్టి అవి నిర్మోహమోటంగా వాళ్ళను తమకిందకు రానిచ్చాయి. రానిచ్చాయి అన్నమాటేగాని కొంత సేపటివరకూ వాళ్ళను ఆ చెట్లున్నూ పలకరించలేదు. గాలికూనలు బయలుదేరి చెట్ల చెవుల్లో వీళ్ళు నావాళ్ళుసుమండీ అని ప్రేరేపించేదాకా లాతిగానే వూరుకున్నాయి.

నాడు గాలికి చెట్లు చలించడంలో వొక అపురూపమైన చలవ — ఆ పనివాళ్ళ మూలంగానో ప్రకృతి మూలంగానో ప్రపంచాని కంతకూ సోకింది. ఆకాశం చూసేసరికి వో అనుకోని మబ్బుతునక బంగారం వర్షించినట్టు సాయంకాలం నీరెండకాంతిలో వర్షిస్తూ. చేరికబడ్డదై. చెట్లనూ. చెట్లకింద దిగినవాళ్ళనే కాకుండా ఆ పరిసర ప్రాంతాన్ని అంతనూ అతి వినోదవంతంగా మార్చి వేసింది. పెద్దవానగా పడలేదు. గోరునీళ్ల చల్లినట్టుగా పడింది.

అంతేశాన. వెంటనే కష్టజీవులయొక్క కనురెప్పలమీది దుమ్ము చెట్ల ఆకులయొక్క ధూళీకూడా కడిగివేయబడి నట్టయింది. కమ్మని శ్వాస భూదేవిదా, భూదేవిమీది ప్రాణికోటిదా అన్నట్టు వ్యాప్తమైంది. అంతేకాకుండా "అదివర కెక్కడున్నవో యీ పక్షులు" అని అనిపించీలాగు ఆకుపచ్చని చిలకలు, తెల్లని కొంగలు, నల్లని కాకులు, గోధుంవన్నె గోరింకలు, కొన్ని ఎగురుతూ, కొన్ని నిశ్చింతగా కూర్చుని, కొన్ని అరుస్తూ, కొన్ని కులుకుతూ సందడించేశాయి.

దాంతో పట్నంలోనూ ప్రకృతిశోభకు తావు వుంది అని తట్టింది. మరిన్నీ ప్రకృతితోపాటు పామర జనానికిన్నీ ఆశ్రయం వుంది అని తోచింది.

"లి"గాని అంగన తన అనుగు బిడ్డన్ని వెంటనే చెట్టుకు తన విడిపుట్టంతో వొక వుయ్యాలా వేసి ఆ వుయ్యాల్లో పండబెట్టి-

"తొలుత బ్రహ్మండంబు తొట్టిగావించీ, నాలుగువేదాల గొలుసు లమరించీ" అని వూచినట్టుగా అంతరాళమం దొక్కసారి వూచి మగనికోసంగాను చూచింది.

మగ దక్కడలేడు. "అరి వీడి జిమ్మడ! ఇంకా ఈ కొత్త వూళ్లో అడుగెట్టామో లేదో వీడి కప్పుడే ఏ వొంక దానోసన కొట్టిందిరా బాబా! ఆ కల్లోసన! ఆ కల్లుపాకోసన! ఏ లట్టుకు సచ్చాడవి నెమకేదాన? అడు మళ్ళీ తన తాగుబోతువాలకంతో యీ పెద్ద మహానగరంలో దారి తెన్నూ నా అంకడు కనుక్కోగలడా! దేవుడా!" అని దీనంగా దిక్కులు చూచింది. చూచి చూచి నిరాశా భావోద్రిక్తయైంది. ఆ భావంనుంచి తీవ్రమైన క్రోధభావంలోనికి మారింది. "వీడు! వీడు! మొగుడనుకోనా

మొద్దులనుకోనా? బువ్వ బూరికింద, గంజి పాయసంకింద గడుస్తూ వున్న యీ బతుకు నిలా యిరుబందులు పెట్టేవాడు వీడా తాళి గట్టినోడు? రానియ్యి! రాడూ? నిసిరేత్రికైనా రాడూ? వచ్చాడా వాన్ని అంతదూరంలో ఆ చెట్టుకు రెక్కలు విరిచికట్టి చింత బరికెలతో బుద్ధిసెప్పి గడ్డెదతా!" అని నిశ్చయించుకుంది. నిశ్చయించుకుని బిడ్డడంతలో యేడిస్తే వాన్ని యుయ్యేలలో నుంచి తీసి, నేలనే కూర్చుండబెట్టి, యుయ్యేల చీరవిప్పి, అదో తలగడాగా చేసుకుని దానిమీద తన కట్టుకొంగు పరచుకొని పక్కలో బిడ్డన్ని పరుండబెట్టుకు పట్టీపట్టని కునుకు వానితోపాటు పోతూవుంది—మినుకుమినుకుమనే చుక్కల్లే, దీపంలేక, చీకటి లోనే కాలం వెళ్ళబుచ్చుతూంది. విశ్వేతరమంతా మరీ అంధకార బంధురంగా వుంది.

రేత్రి పదకొండు గంటలయింది. బిడ్డడు మంచి నిదరలో ఉన్నాడు. మగని అజాపజా ఏమీ కనిపించడంలేదు. ఏంచేస్తుంది ఆ ఇల్లాలు? "ఎక్కడికి పోయినాడో యీ దిక్కుమాలిన పక్కణంలో?" అని వెక్కువెక్కున యేడ్వసాగింది.

ఆలా ఏడుస్తూండగానే ఆమె వీనులకు "బ్లెడీహుం" అని వాకశబ్దం వినిపించింది. అది మనిషి గొంతుక, మగవానిగొంతుక లాగు తోచింది. కళ్ళనీళ్లు తుడిచివేసికొని ఆమె "వస్తున్నాడు. వెర్రాలికించుకుంటూ వీడికీరోజుతో బుద్ధిరావాలి" అని తన తాత్కాలికపు తలగడాచీర తీసి పొడుగ్గా విప్పింది. తిరిగి ఆవల వ్యక్తి "మేరీ! డార్లింగ్! హాల్లో! బ్లెడీ! టారీ! లిలీ! బులీ! జోలీ!" అన్నాడు.

—"నన్ను ఒంటిదాన్నిచేసి యింకా ఏడిపించాలని అను కొంటూ వున్నావురా. నేను జడిపిస్తే జడిసేదాన్ని కాదు. ఏడిపిస్తే

ఏడ్చేదాన్ని కాదు" అని ఆమె ఏంచేసిందీ అంటే—ఆవలవ్యక్తి అంతదూరాన్ని వుండగానే తన తలగడచీర వుచ్చుపోసి విసరినట్టు విసరి చెట్టుచెంత కమాంతంగా ఏనుగు నీడ్చినట్టు ఈడ్చి రెక్కలు విరిచికట్టి "ఈ రాత్రి తెల్లవార్లూ అలా మిడకవలసిందే నీవు" అంది. ఆవలివ్యక్తి ఎంచేతో కోరలుతీసిన పాములా కొంతసేపు నీరసస్థాయిలో పడ్డాడు. దీపంపెట్టి చూడ్డానికి స్త్రీదగ్గరా దీపం లేదు. వచ్చిన పురుషవ్యక్తి దగ్గరా లేదు. కాని ఆ వచ్చిన వ్యక్తి శరీరచ్ఛాయ శరీరాచ్ఛాదనచ్ఛాయ సమస్తం నలుపురంగే. దాని మగని రంగూ దాని మగని గుడ్డలరంగూ అట్టిదే. పోనీ కళ్ళు తెలుపేమో అని గుర్తించడానికి ఎర్రని కళ్ళు తాగినప్పటి కళ్ళు, ఎట్టివారి కళ్లైనా చీకట్లో నల్లగానే కనిపిస్తాయి.

ఇంతకూ ఎవర్రా ఆ కొత్తవ్యక్తి అని మనకు జిజ్ఞాసగాని ఆమెకు లేనేలేదు ఆ సమయాన్ని. ఆమెకు ఆ వచ్చిన మనిషి, బాగా తాగి కైపెక్కివున్న తన మగడనే—నిస్సందేహంగా తన మగడనే - గట్టినమ్మకం.

దూరంగా ఠంగుఠంగుమని పంద్రెండు కొట్టారు తాలూకాలో. ఈ పామరాంగనకు దాని పరకాయింపేలేదు. ఆమెకు సూర్యచంద్రు లున్నప్పటికాలం తెలిసికొనే పాళపు విజ్ఞానమే కలదు గాని మరిలేదు. చుక్కల్నిబట్టి సుంతా తెలీదు. ఆ చెట్ల కింద నుంచి చుక్కల్ని చూడ్డం అనేదికూడా దుస్సహము. చూడ లేదో బ్రతికిపోయింది. చూచివున్నట్టాయినా బ్రహ్మరక్షస్సో, పిశాచమో ప్రాణం అడలించియుండేది.—"బ్లెడీ హుం! బ్లెడీ హుం!"—

ఈ "బ్లెడీహుం" అనేవాన్ని గురించి మనం రైట్ రాయల్‌గా ఎరిగివుండాలీ అంటే తరుచు మెయిలుబండీ ఎక్కుతూ

వుండాలి. ఊరకే ఎక్కడమే కాకుండా మెయిలు బాగా పది నిమిషాలు పదేను నిమిషాలు ఆగుతూవుండే ప్రతీ స్టేషన్‌లోనూ దిగి ఇంజెన్‌దగ్గరకువెళ్ళి అతి విచిత్రంగా గమనిస్తూ రావాలి. అప్పుడు ఆ ఇంజెన్‌యొక్క జఠరాగ్నికి నిరంతరం రాక్షసిబొగ్గు సమకూర్చే తెల్లదొర వొక డొపిస్తాడు. అసలు తెల్లని చాయ వాడైనా చేసేపనినిబట్టి నీగ్రోలా నల్లనివన్నె ప్రకటిస్తాడు. ఈ "బ్లెడీహెల్ !" అన్నది ఆ దొర.—ఆ దొర నామధేయం మిస్టర్ ఎలూఫ్. ఆయనకు వొక భార్యా వుంది. ఆవిడ పేరు మిసెస్సు ఎలూఫ్.

మిసెస్సు ఎలూఫ్ మాంచి ఫాషనబుల్ లేడీ. క్లబ్బులో డాన్సింగుకు ఎన్నికగన్న అన్నులమిన్న. డ్రెస్సు వేసిందీఅంటే ఆమెడ్రెస్సు ఇతర లేడీస్‌కు అందరికీ వరవడి. ఒక రవ్వ వుంగరం వేలికి, ఒక బంగారు గొలుసు మెళ్లో అంతే ఆమె పెట్టుకునే ఆభరణాలు. అవితేమాత్రం ! మెడ తిప్పకోకుండా వున్నా గొలుసు అల్లాడ్డం వో సొగసు, మెడ తిప్పుకొంటూవున్నా గొలుసు అల్లాడకపోవడం వో సొగసు. ఇలాగ్గా నొక వస్తువును పుచ్చుకునే రెండువిధాల సొగసులు ఆమె చూపిస్తూవుంటే ఎవరైనా ఆమెను వింతవింతగా చూడవలసిందే. మరి వేలివుంగరం! అస్తమానం ఎవరినో వొకర్ని పిలుస్తూ వున్నట్టే. ఎవరినో వొకర్ని తలుస్తూ వున్నట్టే ! ఏమా అంటే అందరూ మాటాడుతూ మాట కనుగుణ్యంగా అభినయిస్తే ఈమె ఊహిస్తూ ఊహకే అనుగుణ్యంగా అభినయిస్తుంది. చూస్తే ఆమె వూహిస్తూవుండని ఘటికేలేదు. కనుక ఆమెయొక్క తదంగుళీయకం నిరంతరాభినయంతో కూడుకున్నదై విశ్వమోహనంగా అగపిస్తుంది.

ఇటువంటి సరళ మిస్టర్ ఎలూఫ్‌ను వలచి పెళ్లాడిందీ అంటే అది సాంఘిక సమస్యల్లో మెట్టు సమస్యయే యగుగాక. మన కిచ్చట అప్రస్తుతం. అది కదపరాని సత్యము.

రోజూ మిస్టర్ ఎలూఫ్ రేత్రిపూట తప్పతాగి, ఒక్కొక్కప్పుడు రోడ్డునడాన్న. ఒక్కొక్కప్పుడు దస్టుబిన్నులకాడ. ఒక్కొక్కప్పుడు గట్టుకీపక్క. ఒక్కొక్కప్పుడు గట్టుకాపక్క. ఒక్కొక్కప్పుడు గట్టుమీద. ఎక్కడపడితే అక్కడే వొళ్ళు తెలియక పడిపోవడం రివాజు. మిసెస్ ఎలూఫ్ డాన్సు గిన్సు అయిపోయిన తరువాతను ఒక బాటరీలైటుచ్చుకు రోడ్లంటా రోడ్ల సైడ్లంటా వెతకి తన మగన్ని కనుక్కొని ఏ కూలివాడి సాయాన్నో తనయింటికి జేరేసుకుంటూ ఉండడం రివాజు.

"లి"గాడు తనభార్యను విడిచిపెట్టి ఎక్కడికో వెళ్ళిపోయిన రేత్రికూడా పై దంపతులకు తమతమ రివాజులు యథాప్రకారం జరిగినయి. మిస్టర్ ఎలూఫ్ తాగి మైమరచి "బ్లెడీహాం" అని అరచుకుంటూ వచ్చివచ్చి చెట్టుకింద పూర్వోక్తప్రకారం బందీ అయినాడు. కాని అతగాడు "మిస్టర్ ఎలూఫ్" అని "లి"కత్తె కేం తెలుసును. ఆ తాగి తూలుతూవచ్చిన మానవుడు తన మగడే అనుకొంది. అనుకొని చేయదలచుకొన్నంత పనీ చేసింది—చింత బరికతో బాజా వాయించడం ఒక్కటి మినహాగా!

ఇక అక్కడ "లి"గాడు.—వాడెక్కడికిపోతాడు? అసలు గట్టే వచ్చేటప్పుడే పసిపట్టివుంటాడు దిశ. పసిపట్టి అనుకొని వుంటాడు. "ఒక గ్లాసుడు ఇద్దరిక్కొమందు" అని అనిపించే యీ కల్లు తాగకతప్పదని. తిన్నగా కల్లు అంగడివున్న రోడ్డుచ్చుకు అంగడికేసి నడచేడు.

రోడ్డుమీద విద్యుద్దీపాలు వెలిగిపోతున్నాయి. ఎడాపెడా రుప్పరుప్ప చూచే కుక్కల్లే, కొట్టుకొట్టూ తొంగిచూచీవాడు. పట్నవాసాల్లో కల్లంగళ్లు ఊరిచివరకాక ఊరి మధ్యనే వుంటవి కూడాను. దానివాసన రంయిని కొట్టింది వోవాయను. లోపల జనసంకులంయొక్క ధ్వని మిక్కుటంగా యివలకు వినబడుతూ వుంది. కాని జనం కనిపించడంలేదు. గుమ్మంవద్దమాత్రం " దయచెయ్యండి '' అని ఆహ్వానంబోర్డు వ్రాసివుంది. 'లి'గాడు ఈ జన్మలో చదువురానివాడైనా పూర్వజన్మ సంస్కారం కలవాడేమో—ఆ అక్షరాలబోర్డు వాన్ని ఆహ్వానించినట్టయింది. తొంగి చూచేడు. " ఏం తొంగిచూస్తున్నావు? వస్తే రా! లోపలికి! లేకుంటే నీదారిని పో! అంతేగాని తొంగిచూడరాదు" అన్నాడు లోపలనున్న వొకవ్యక్తి. మరోవ్యక్తి " వె! వె! వెధవని లోనికి లాగిప—" అని వెనక్కి తానే పడిపోయినాడు. మూడో వ్యక్తి " డబ్బుల్లేని ముఖం లాగుంది నీది. నడువు. ఇక్కడ అరువు గిరువు జాంతానై " అన్నాడు.

ఈ కఠమాటతో "లి"గాడు కొంచెం వెనక్కు తగ్గాడు. వాడిదగ్గర డబ్బేదీ? నాడసలేసున్న. రోజంతా ప్రయాణంతోనే చెల్లు. కొత్తవూరు పనికోసం రావడంలో.

అయితే డబ్బూగిబ్బూ లేకుండా తాగుడుకు బయలుదేరడంలో అర్థమేమి టంటారేమో. అర్థమేమీలేదు. ఖమారి పరుగు లెత్తడంతప్ప. ఓ పర్యాయం ఆపొద్దు కల్లుపాక చుట్టూ తిరిగి దానోసనకు రంజిల్లడమే లోపలికుట్ర.

అయినా ఆశపోలేదు. ఆ కొట్టు కాకపోతే మరో కొట్టుండదూ? మరోకాడ! అని యింకా బాగా ముందుకు సాగాడు.

రాత్రి 10, 11 అయింది. తిండి తినలేదేమో ఆపొద్దు - రోడ్డు పక్కన ఈతట్టు దారిమరచి చతికిలబడ్డాడు. రోడ్డు కాపక్కన ఆతట్టు ఓ మహాహర్మ్యం వాడిముందు కళ్ళకట్టినట్టు రెండు అంతరువుల్లో కనిపిస్తూవుంది !

హర్మ్యంయొక్క దిగుభాగం వొక పెద్దహాలు, పైభాగం పదహారుగదులు. ప్రతీగదిలోను నిల్వుటద్దాలు, చెల్వుసోఫాలు, చల్వరాళ్లు, హల్వాతీపి మంచాలు, కల్వపూ మెత్తని పరుపులు వున్నాయి. అన్నిగదుల్లోను లైట్లు. లైట్లుకు షేడ్లు. ఆరిపేయబడేవి కొన్ని, వెలిగించబడేవి కొన్ని యిల్లాగ్గా వుంటూవున్నాయి.

"లి"గాని దృష్టి పైగదులుమీదికి పోనేలేదు. అసలు వాని దృష్టి ఆదిలోనే కిందిహాల్లో ఆగిపోయింది. అదే వాడికి పరమానందదాయకంగా వుండింది. రోడ్డుపక్కను చతికిలబడ్డవాడల్లా 'గుళ్లో గోవిందరాజుల విగ్రహం శయనించినట్టు' ఓ చేతిమీద తలానుకు ఆ హాల్ను సూటిగా చూస్తూవున్నాడు.

హాల్లో నలభై జతలు, ఆడమగ జతలు. తెల్లని శరీరాల వాళ్లు, మిలమిల ప్రకాశిస్తూ జిలజిల పాకే రోమాంచంతో నాట్యమాడుతూవున్నారు. కిటికీలన్నీ తెరవబడివున్నాయి. లైట్లన్నీ వెలిగించబడివున్నాయి. బ్యాండు వాయించబడుతూవుంది. ఆర్గన్ మోత బంయిమంటూవుంది. షేంపేన్ బాటిల్సు, కార్కులు వైపు పడేధార చాలక, అధోభాగాన్ని కొట్టబడ్డవై గ్లాసులోకి వొంచబడుతూ వున్నాయి.

'లి'గాడికి పైదృశ్య మేమిన్నీ అర్థంకాలేదు. ఒక్కవాళ్ల గ్లాసుపుచ్చుకు తాగేటప్పటి చేష్ట తక్క. ఆ లోపల వాళ్ళలో ఎవరైనా గ్లాశెత్తి తాగుతూంటే తానుకూడా రోడ్డుపక్కని చీకట్లో

నోరు తెరచీవాడు పాపం! ఆలా ఎన్నిసార్లని తెరవగలడు? ఎంతకాలం తెరచి వుంచుకోగలడు. క్రమంగా ఆవలింతల్లోకి దిగి తనకు తెలియకుండానే నిదరోయాడు.

హాల్లో గడియారం రాత్రి ఒంటిగంట కొట్టింది. అంతా నిశ్శబ్దవంతంగా మారిపోయింది. దీపా లారిపేశారు హాల్లో. పై గదుల్లో అక్కడక్కడ కొందరు స్త్రీలు కొందరు పురుషులు దిగబడ్డా అవికూడా చీకటికోణాలే. హాల్లోనివారు చాలామంది హర్మ్యం వెలువడి ఆలా ఈలా తమతమ లోగిళ్ళకు వెళ్ళి పోయినారు. అందరూ అనక చాలామంది ఎందుకు అనడం వచ్చిందీ అంటే ఒకామె తన యింటికేసి కాక "లి"గాడు పరుండి యున్న రోడ్డుమీదకువచ్చి యిటూ అటూ దూచి రోడ్డుపైడే "లి"గాడు వున్న దెసకు వాణ్ణి మాడకుండా అడ్డంగా నడుస్తూవుంది.

నడుస్తూ ఆమె ఏమి చేసిందీ? తన పాదంతో తనకు తెలియకుండా "లి"గాన్ని తన్నింది. "లి"గాడు "చచ్చాను" అని కెవ్వున అరిచాడు. ఆమె తన చేతిలో తయారుగావున్న టాటరీలైటు వేసింది. "హూ ఆర్ యు బ్లెడీ" అంది. "లి"గాడు మాట్లాడలే. ఆమె మరి రవంత కీచుగా "కోన్‌హై?" అంది. "మాలోన్ని కాదు తల్లీ" అన్నాడు "లి"గాడు. "మాలోడివి కావు? కూలోడివా?" అంది. "ఉఁ" అన్నాడు. "స్టాండ్ అప్" అని జబ్బట్టుకు లేవదీసింది వాన్ని. "లి"గాడు తానాపూట తిండి తినలే దన్నట్టు కడుపు తప్పటగా చూపిస్తూ వంగివంగి సలాముపెట్టాడు. ఆమె "ఫరవా నై. ఈ రొొటి తిను, ఈ నీళ్లు తాగు" అవి ఫ్లాస్కులోను చేతిబుట్టలోను ఉన్నవాటి నిచ్చింది.

అంతా రోజూ ఊదడమే కాకుండా కొమ్ముతో బూజుకూడా ఊడ్చి వేసి క్రొంగ్రొత్తగా చూపించేవి అతగాడింకా ఎందేతో ఈపొద్దు రాలేదు గాని, వస్తే ఎగరేసుకుపోయేవి ఇవన్నీ. మీ లా కీచు లాడకుండా" అని అందింక ఆ ముసల్ది.

"అతగాడు" అని ముసిల్ది అనేలోపల అందరి దృష్టి "ఎతగాడు?" అనే ప్రశ్న వేసికొన్నట్టు తీవ్రత దాల్చింది.

కాని ఆమె కళ్లు మూసివేసేసుకుంది. ఒకానొక స్వప్న వీధిని ప్రయాణంచేస్తూ వున్నది. పట్టణ రాజమార్గంకాదు అది. స్వప్నవీధి! "బేరగాండ్లెట్లా పోగలరు ఆ వీధిని?" అని అడిగే టట్లు ఒకటి రెండుసార్లు ఆవలించి తిరుగ కలలో నిమగ్నురాలై పోయింది—ఆ కల ఇది—

నాడు దుర్దినము. పగలైనా ఉదయంనుంచి సూర్యుని అజాపజా లేదు. ఆమెయొక్క మాలగుడిసెమీద ఎల్లా నల్లని మబ్బు ఆవరించివుందో, అక్కడకు మూడుమైళ్ళ దూరంలో తూర్పుగా నున్న "మునగాల" కొండలమీదకూడా అంత నల్లగాను మబ్బు ఆవరించి వుంది. ఆవరించి వుండడమే కాకుండా "అంభా" అని ఆంబోతు అరచినట్టు ఉండుంది ఉరిమి. ధారా పాతంగా కురిసింది. ఆమె, గుడిసెనుంచి ఈవలకు అడుగు పెట్ట డానికే శక్యం లేనంత నీరు ఆవ అంతా ప్రవాహంగా మితిమీరి మిర్రు పర్ర ఏకవర్రుచేసి పారేసింది. రాత్రికిగాని ఆకాశం బొల్లివ్వలేదు. దాంతో కొలదిపాటి చుక్కలు, పులుగడిగిన ముత్యాల్లా తేటగా పొడగట్టాయి. ఈ ముసల్ది నాటి వానచేత కొండకు పోలేదు. కొండకు పోవని కారణంగా మరి ఇంట్లో తిండికి నూకలు లేకపోయినాయి. మర్నాడుకూడా అలాంటి

దుర్దినమే అయివుంటే కొండకు వెళ్ళకుండా గుడిసెలోనే ఆమె తన అవతారం చాలించవచ్చు ననుకొంది. కాని రాత్రి ఆలవర్ద తెరపిని ఆమె కూపరిద్ధిట్టమై తెల్లవారగట్లనే కొండకు ప్రయాణం అయింది. కొండకు వెళ్ళి రోజూ ఆ వర్షాకాలం నాలుగునెలలు కుంచెడు వుస్తికాయలు కోసుకొచ్చి. పట్నంలో అమ్ముకుంటేనే గాని ఆమెకు గత్యంతరంలేదు. ఆ కారణంగా మర్నాడు తెల్లార గట్ల లేచింది. ప్రయాణమైంది కొండకు. కాని దారి ఆక్రితం రోజు ధారాపాతంగాపడ్డ వానకు ఎలా మారిపోయిందీ ఆమెకు గోచరించలేదు. ఒక్కకొండే ఆమె చూపుకు నిబ్బరం గొలిపేని! కొండమీద ఆమె కోసే ఉస్తిపొదలు తెగ బలిసివుండే కోన ఆమెకు జ్ఞాన చక్షువులా దారి చూపిస్తూవుంది!

"తలగడ్డ" పీక లోతొచ్చినా "కరకట్టు" మొల్లోతొచ్చినా లెక్కచేయాకుండా దిగి. గట్లెక్కి మళ్ళంట. రేవళ్ళంట. మోళ్ళనక. ముళ్ళనక నడిచి నడిచి వానపాటుకు కదలిపోయిన రాళ్ళ నాధారంగా చేసుకుని పడుతూ. లేస్తూ అలా కొండ కెగబాకి పోయింది. ఎగబాకి కొండెక్కేవరకు ఆకాశం బాగానేవుంది. సూర్యోదయం బ్రహ్మాండంగా పెంకె ఎర్రగా రంగు దాల్చి తొలినాటి నల్లనిమబ్బు మాటే ప్రజలు మరచిపోయేలా చేసి వేసింది. అయితే సూర్యోదయం అయిన గంటలో తిరుగ మేఘం రయిగమ్మింది. కన్ను మిన్ను కనబడ్డం మానేసింది. ఏదో ఇంద్రజాల మహిమలా. ముసల్ది అప్పటికి సరిగా ఆ కొండను ఒక ఉస్తి పొదను అలా గుప్పిట పట్టి కోస్తూవుంది. కాయలూ. పళ్లూ. ముళ్ల తప్పించుకొంటూ. ఆకాశంవంక ఆమె చూడ్డమే లేదు. చూస్తేమాత్రం లాభమేమిటి? పట్టే మేఘాన్ని ఇట్టలం

పదిగంటలప్పుడు ఎండ బాగా పైకివచ్చి రస్తా అంతా వెలుగు చూపుతూ వుంది. నడిచే మనుషులు కొద్దిమంది అయినా ముఖాలు తేటగా కనపరుచుకుంటూ, విశాలవక్షాలు విరుచుకు నడుస్తున్నారు. పన్ను, బత్తా చెల్లించనక్కరలేని చిల్లర దుకాణదారులు, మామూలుగా నెత్తిమీద మూటవేసుకుని గంపలెత్తుకుని అమ్ముకునే వాళ్లు, పెద్దకొట్ల తిన్నెలమీద గిన్నెలు, గోణీలు, మట్టైలు, కట్టైలు ఇలాంటి సరుకులు పరుచుకుని అమ్ముకుంటూ వున్నారు.

చటుక్కున నడుస్తూనడుస్తూ, ఒక గచ్చు అరుగుమీదకు నాచూపు వాలింది. అరుగుమీద ఇంద్రనీల మణులులా, ఆకు పచ్చగా కొన్ని, పవడాలు లాగు ఎర్రగా కొన్ని, పోగుపోసి కనబడ్డాయి. ఒకళ్లిద్దరు చుట్టూ మూగి చూస్తూవున్నారు. అరుగు క్రింద మురుగు కాలువమీద కప్పిన మెట్టురాతిమీద కూర్చుని ఒక ముసిలి స్త్రీ తనముందు వున్న గంపమీద చేతులు వేసుకుని దారే పొయ్యే వాళ్ళను చూస్తూ వుంది. కేకలెయ్యడంలేదు ఆకలి బాధ అని అనడంలేదు.

చివరకు ఉండుండి ఒక వెకిలినవ్వు నవ్వి—ముసల్దయినా పళ్లు అన్నీ ఇంకా అలాగేవున్నాయి :—నల్లని ముఖంచాయనే, తెల్లనిపళ్లు ప్రతిఫలించేలా—నవ్వి—చుట్టూ మూగినవారితో— "కావలిస్తే నే చెప్పిన ధరకు కొనుక్కుపొండి ! లేకుంటే అలా వుంచెయ్యండి.... అవి నేను ఎంత కష్టపడి కోసుకొచ్చానో మీకేం ఎరుక ? 'మునగాడ' కొండకెళ్లి రోజల్లా ఎండనకా, వాననకా, కొసకంటా ఎగబ్రాకి, ముళ్ళంటా ముట్టంటా దేకి, వొంగి వొదిగి కోస్తే అపాళం చిక్కాయి. కావలిస్తే నే చెప్పిన ధరకు దమ్మిడీ తగ్గదు. పట్టుకు వెళ్ళండి. లేకుంటే ఒగ్గెయ్యండి.

నన్నెందుకు చంపుతారు?" అంది. కళ్ళగుండా నవ్వుతూనే! మరొకళ్లు అయితే ఏడ్చివుందురు.

"ఇవేం పవడాలుకావు. పచ్చలు కావు. అంత ధరొయ్యడానికి.—ముళ్ళకంచెను కానే ముండా వుస్తి కాయలు —వాటికే అంత ధరా?" అంది ఒక కోమటక్క గుంపులోంచి బొంగురు గొంతెత్తి.

"పవడాలు, పచ్చలు అయితే తేరగా తవ్వ మూదణాలకే ఇస్తారుటమ్మా. ఎవరైనా? నాకూ వస్తువుయొక్క అపాళం విలవా, విలవా తెలుసు. మీరే నాగరికులని, మేమే వెఱ్ఱివాళ్ళమని అనుకునేరు కాబోలు! పచ్చలు, పవడాలు తవ్వ మూదణాల క్కొనుక్కు పెట్టుకుందుగాని, అనుకున్నావుకామోసు. నిజంగా వీటి విలవ కడితే, పచ్చల్ని మించి వుండేవి! పవడాలనుమించి వుండేవి! కట్టేవాడీలోకంలో లేక తవ్వ మూదణాలు చేసి ఇచ్చేస్తానంటూ వున్నాను. అకాడికే వొప్పకుండా వున్నారు మీరు! నాగరీకులు! నాగరీకులు! ఎప్పుడు చూచినా పచ్చలు, పవడాల ఊసే! షరాబులు కొట్లు కట్టేసిన్నాదయినా మీ దృష్టి మరో వైపుకు పోనిచ్చుకోరు!" అంది పెద్ద సిద్ధాంత రాద్ధాంతంగా, వృద్ధురాలు.

"మునగాడ కొండ అంటే ఇక్కడే కాదా అమ్మీ!" అన్నాడు మరో బేరగాడు. "ఇక్కడిదే! నేనూ ఇక్కడిదాన్నే! నన్నుమాత్రం రోజూ తమరు చూడ్డంలేదూ. మాలపిల్లి మాది! మంగి నా పేరు" అంది తనవూరు, తన పేరు ఆ పట్నం అంతా ఆసరికే మారుమోగి వుండాలనే వింత నమ్మకంతో ఆ అమ్మే మనిషి. "నా కీర్తి బూరా నకమొకాల మీ నాగరీక ప్రపంచం

"లి"గాడు ఆ రొట్టె గబగబ తిని గడగడ ఆ నీళ్లు తాగాడు. "నన్ను ఫాలో" అని చేసంజ్ఞ చేసింది. "లి"గాడు ఆమె వెనుకనే బంటు అయి నడుస్తున్నాడు. ఆమె ముందు దారి తీస్తూ వుంది. నడుమనడుమ సైడురోడ్లకు, సందుగొందుల్లోకి బ్యాటరీ లైటు వేస్తూవుంది.

"నీవు తాగుతావా?" అంది ఊరికేనే "లి"గాన్ని పలకరిస్తూ ఆ స్త్రీ వ్యక్తి ఒకచోట ఆ నడకలో. "నేను తాగనమ్మా!" అని అప్రయత్నంగా బొంకేశాడు "లి"గాడు. ఆమె "నా భర్త తాగుతాడు. ఈ రోడ్డుపక్కనో ఆ గట్టుకిందో పడిపోతూ వుంటాడు. కనిపెట్టి చూడు. నిప్పొను" అంది. అంటూ బ్యాటరీ లైటు ఆర్పివేసింది. ఆకాశంకేసి చూసింది. "ఓ స్టార్సు! ఓ క్లౌడ్సు!" అని కళ్లమ్మట నీళ్లెట్టుకుంది.

దూరాన్నే "బ్లెడీహుం! హంగర్" అని వినిపించింది. "అక్కడ నా పెనిమిటి వున్నాడు. రా! త్వరగా రా!" అని తాడిచెట్టు ప్రమాణానికి ఎగసే తన బ్యాటరీలైటు కాంతిని నేల బారుగా ఆ మాట వినిపించిన దిక్కుకు వేసికుంటూ నడవసాగింది. వెళ్ళినకొద్దీ చూపులో మనిషి, మనిషిలో తన మగనిపోలిక కనిపించింది. "ఓ మైగాడ్! అతడే నా డియర్ ఎలూఫ్" అని వేగంగా దాసి ఆ చెట్టుకు నిర్బంధితుడై యున్న వానికట్టు విప్పింది. బ్యాటరీలైటు ముఖం మీదికి వేసి చూసింది. తనముఖం వానికి చూపింది. వారిద్దరూ ఎలూఫ్ దంపతులు!

"ఈలా నిన్ను ఎవరు అవమానించినారు?" అని అడిగింది మిసెస్సు ఎలూఫ్.—"నేను. నా మొగున్ని! పోయే నా ఏరలా! అంది 'లి'కత్తె సగంసగంలేస్తూ పక్కలో పండుకొన్న

బిడ్డన్ని వొత్తిగించుకుంటూ. మిసెస్సు ఎలూఫ్ "నీ మొగుడెవరు?" అవి బ్యాటరీలైటు 'లి'కత్తె ముఖమ్మీదికి వేసింది. "అది నా పెళ్లాం" అన్నాడు 'లి'గాడు. "ఆ బిడ్డడు?" అంది మిసెస్సు ఎలూఫ్. "మా పిల్లదేనమ్మా!" అంది 'లి'గాని అంగన.

"నీ భర్త తాగడు మిక్కిలి మంచివాడు" అంది మిసెసు ఎలూఫ్. "ఏంరా? తాగుడికి కాదంట్రా పోయిందీపొద్దు నివు?" అంది 'లి'కత్తె. 'లి'గాడు "కమ్మని రొట్టెట్టారే అమ్మగారు. కల్లులొట్టి యికసెల్లే!" అన్నాడు. మిస్టర్ ఎలూఫ్ తెలివిని బడ్డాడేమో ఊరికే సిగ్గుపోతున్నాడు. మిసెసు ఎలూఫ్ 'లి'గానితో "కూలీ! నా మగవిని నాతోకూడా ఇంటికి జాగర్తగా తీసికొస్తివా నీకోరూపాయ ఇస్తాను" అంది. "అక్కర్లేదమ్మా కుసంత గంజి తాగితే దొరగారికి నడకబ్బుద్ది" అంటూ 'లి'కత్తె తన మగని కోసంమని ముంతలో పెట్టివుంచిన చప్పని చలిగంజి తెచ్చి మిస్టర్ ఎలూఫ్ ముందుపెట్టింది. మిస్టర్ ఎలూఫ్ గడగడా బెడ్‌కాఫీలాగు ఆ గంజి తాగి "థాంక్సు" అన్నాడు.

ఉషఃకాంతులు చిరునవ్వు నవ్వినాయి. పగటిపూటా అది? ఎవ్వాని జీవిత గ్రంథంలోనూ క్రొత్తపుటా అది?

## ఉస్తి

అతి వాస్తవికతగా ఈ కథ వ్రాయాలీ అంటే, వారం దగ్గరనుంచీ ప్రారంభించాలి. ఆనాడు ఆదివారం. పట్నంలో కొట్లు, కూరగాయల అంగడినుండి బంగారు వెండీ అమ్మే షరాబుల అంగళ్ళవరకు మూసివేసియున్నాయి. ఉదయం